




'చలో విజయవాడ'ను జయప్రదం చేయండి



ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు: మిడ్డే మీల్స్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం చేపడు తున్న 'చలో విజయవాడ' కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సిఐటియు మండల కార్య దర్శి మారుబోయిన రాజా పిలుపునిచ్చారు. మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలపై విద్యాశాఖ అధికారికి వినతి పత్రాన్ని అందజేశారు. రాజా మాట్లాడుతూ మధ్యాహ్న భోజన పథకం కా ర్మికులకు కనీస వేతనాలు ఆ మలు చేయాలని డిమాండ్ చే శారు. పతి నెల వేత నాలు బిల్లులు ఐదవ తేదీ లో పు ఇవ్వాలన్నారు. పెరుగుతు న్న ధరలకు అనుగుణంగా మె నూ ఛార్జీలను పెం చాలని కోరారు. ఎంఇఒ కు డి మాండ్స్ తో కూడిన అర్జీ అందజేశారు. ఈ కార్యక్రమంలో మిడ్డే మీల్స్ మండల అధ్యక్ష, కార్యదర్శులు తమ్మిరెడ్డి రేవతి, శీనమ్మ, సు భాషిణి, రమణ మ్మ, నరుకూరు సెంటర్ ఆటో యూనియన్ అధ్యక్షులు నాశి న పరశురామయ్య ఉన్నారు.

పార్లమెంట్‌కు పోటీ చేయాల్సిందే..!

నెల్లూరు పార్లమెంట్ లోక్‌సభకు పోటీ చేయాల్సిందేనని రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశించినట్లు తెలిసింది. మంగళవారం తాడేపల్లిలోని ముఖ్యమంత్రి క్యాంప్ కార్యాలయంలో వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డితో భేటీ అయ్యారు. మధ్యాహ్నం 2 నుంచి 3 గంటల వరకు జరిగినట్లు తెలిసింది. జిల్లానేతలతో ముఖ్యమంత్రి భేటీ అవుతారని ముందుగా చెప్పినా కేవలం వేమిరెడ్డి ఒక్కరే కలవడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఎంపిగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి పోటీ చేయడం దాదాపు ఖరారైనట్లు సమాచారం.

- ◆సిఎంతో 'వేమిరెడ్డి' భేటి
- ◆అంతా నేను చూసుకుంటానని హామీ
- ◆గంటపాటు చర్చలు



సిఎం జగన్మోహన్‌రెడ్డి



వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, రాజ్యసభ సభ్యులు

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

నెల్లూరు వైసిపిలో నెలకొన్న రాజకీయ పరిణామాలు కొలిక్కివస్తున్నట్లు తెలుస్తోంది. మూడు నెలల క్రితం నెల్లూరు పార్లమెంట్ లోకసభ స్థానం నుంచి వైసిపి జిల్లా అధ్యక్షులు, ప్రస్తుత రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి పోటీ చేస్తారని పార్టీ పెద్దలతోపాటు, ఆయన పలు సభల్లో స్వయంగా ప్రకటించారు. జిల్లా పార్టీలో నెలకొన్న రాజకీయ పరిణామాలు కొంత ఆందోళనల కలిగించాయి. నెల్లూరు నగరం, కావలి, ఉదయగిరి నియోజకవర్గాల్లో ఎంఎల్‌ఎలు పి. అనిల్‌కుమార్‌యాదవ్, రామ్‌రెడ్డి ప్రతాప్ కుమార్‌రెడ్డి, ఉదయగిరి ఇన్‌ఛార్జ్ మేకపాటి రాజారెడ్డిపై పార్టీలో కొంత వ్యతిరేకత ఉంది. ఉదయగిరి నేతలతో స్వయంగా వేమిరెడ్డి ఇంటికి పిలిచి మాట్లాడారు. అందరూ కలిసిపనిచేస్తే పార్టీ విజయం సాధిస్తుందని సర్దుబాటు చేసే ప్రయత్నం చేశారు. రాజారెడ్డికి స్థానిక నేతలకు మధ్య సయోధ్య కుదరలేదు. కావలి నియోజవర్గంలో ఎంఎల్‌ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డికు సుకుమార్‌రెడ్డి మధ్య విభేదాలున్నాయి. ఇటీవల విజయసాయిరెడ్డి వారిద్దరి మధ్య సర్దుబాటు చేయడానికి చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. నెల్లూరు నగరంలో ఎంఎల్‌ఎ అనిల్ కుమార్ యాదవ్‌కు డిప్యూటీ మేయర్ రూప్‌కుమాం యాదవ్, నుడా ఛైర్మన్ ద్వారకానాథ్ మధ్య తీవ్రమైన గొడవలున్నాయి. ముఖ్యమంత్రి జగన్‌మో హన్‌రెడ్డి స్వయంగా ఇద్దరి నేతలు చేతులు కలిపి పనిచేయాలని చెప్పినా ఉప్పు, నిప్పుగా ఉన్నారు. ఈ నేపథ్యంలో నెల్లూరు ఎంపిగా పోటీ చేస్తే ఈ మూడు నియోజవర్గాల్లో పార్టీలోని నేతలే పార్టీకి వ్యతిరేకంగా పనిచేస్తారని తెలుస్తోంది. ఈ నేపథ్యంలో వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి నెల రోజుల క్రితం పార్టీ అధిష్టానానికి మూడు నియో జకవర్గాల్లో అభ్యర్థులను మార్చితేనే తాను ఎంపిగా పోటీ చేస్తానని, లేదంటూ నాకు వద్దంటూ చెప్పినట్లు సమాచారం. అప్పటి నుంచి ఆయన పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటూ వస్తున్నారు. ఈ నేపథ్యంలో జిల్లాలోని అందరి నేతలతో మంగళవారం ప్రత్యేకంగా భేటి అవుతారని సమాచారం వచ్చింది.

ఎంపిగా పోటీ చేయాల్సిందే..!

నెల్లూరు ఎంపి (రాజ్యసభ) వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ముఖ్యమంత్రి జగన్‌మో హన్‌రెడ్డితో మంగళవారం ప్రత్యేకంగా భేటి అయ్యారు. మధ్యాహ్నం 2నుంచి 3 గంటల వరకు తాడేపల్లిలోని సిఎం క్యాంప్ కార్యాలయంలో కలిసినట్లు సమాచారం. విశ్వసనీయ సమాచారం మేరకు జిల్లాలోని పార్టీలో నెలకొన్న ప్రస్తుత రాజకీయ పరిస్థితులను సిఎం దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిసింది. ఇలాంటి పరిస్థితుల్లో తాను ఎంపిగా పోటీ చేయలేనని, ఇబ్బందులు వస్తాయని చెప్పినట్లు సమాచారం. జిల్లా విషయ మంతా తనకు తెలుసునని అంతా నేను చూసుకుం టానని మీరు తప్పకుండా ఎంపిగా పోటీచేయా ల్సిందేనని సిఎం తేల్చిచెప్పినట్లు సమాచారం. మీరు పోటీ చేస్తే ఆ ప్రభావం జిల్లాంతా ఉంటుందని, పార్టీ అభ్యర్థుల విజ యానికి ఉపయో గపడుతుందని చెప్పినట్లు సమాచారం.గంట పాటు ఇద్దరి నేతల మధ్య భేటి సాగింది. ఇద్దరి నేతల భేటి తరువాత జిల్లా వైసిపి లో ఆసక్తికర చర్చ సాగుతోంది. నెల్లూరు నగరం నుంచి తానే పోటీచేస్తానని ఎంఎల్‌ఎ అనిల్‌కు మార్‌యాదవ్ ప్రకటించారు. వేమిరెడ్డి ప్రభా కర్‌రెడ్డి ప్రతిపాదనలకు ముఖ్య మంత్రి సాను కూలంగా లేరని తెలిసింది. అంతా తాను చూసు కుంటానని చెప్పారని సమాచారం. వేమిరెడ్డి నెల్లూరు వచ్చారు. ఏం పరిణామాలు జరుగుతాయో చూడాలి.

కొనసాగుతున్న అంగన్‌వాడీల సమ్మె

నెల్లూరు: అంగన్‌వాడీలు తమ కుటుంబ సభ్యులతో సంతోషంగా జీవించేందుకు వైసిపి ప్రభుత్వం చేసిన హామీలను అమలు చేయకుండా మరిచిపోయిన సమయంలో వాడు కొంచెందుకు మట్టిఖర్చులు అందజేస్తామని ప్రకటించడం హేయమని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.మోహన్‌రావు విమర్శించారు. ఏపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ చేస్తున్న నిరవధిక సమ్మె మంగళవారం నాటికి 22వ రోజుకు చేరింది. ఈ నేపథ్యంలో నగరంలోని ఐసిడిఎస్ ప్రాజెక్టు పీడీ కార్యాలయం వద్ద అంగన్‌వాడీలు సమ్మె చేస్తున్నారు. శిబిరంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.మోహన్‌రావు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా అంగన్ వాడీలు నిరవధిక సమ్మె చేస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం మీమ కుట్టినట్లు లేకపోవడం శోచనీయమన్నారు. పేరుకు చర్చలకు ఆహ్వానించామంటూ ప్రకటనలు చేస్తున్నారే తప్ప గతంలో తమ ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీల గురించి ప్రస్తావించకపోవడం విడ్డూ రంగా ఉందన్నారు. అధికార వైసిపికి ప్రజా పాలన చేతకాక పోవడంతో అంతా అస్తవ్యస్తంగా మారిందన్నారు. అంగన్‌వాడీ సమ్మె తర్వాత ఒక్కో రంగం కార్మికులు సమ్మెలోకి వెళ్తున్నారన్నారు. మున్సిపల్ కార్మికులు సమ్మె చేస్తున్నారన్నారు. వారి పనిని కూడా సచివాలయ సిబ్బందితో చేయిస్తారా అని ఎద్దేవా చేశారు. కష్టానికి తగ్గ ప్రతిఫలం ఇవ్వాలని సమ్మె చేస్తుంటే బెదిరింపు ధోరణులకు అంగన్‌వాడీల సమస్యను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సిఐటియు జి.నాగేశ్వరరావు, నాయకులు కొండా ప్రసాద్, ఆటో యూనియన్ నాయకులు సుధాకర్, అంగన్‌వాడీ యూనియన్ నాయకులు కామాక్షమ్మ, రజనీ, నాగభూషణమ్మ, రత్నమ్మ, మల్లిక, ప్రజానాట్యమండలి నాయకులు పి.సూర్యనారాయణ, వేణు, గోపి, శంకరయ్య, శ్రీకాంత్ పాల్గొన్నారు.

కందుకూరు: కందుకూరు ప్రాజెక్టు వద్ద అంగన్‌వాడీ ల నిరాహార దీక్షలు మంగళవారం కొనసాగాయి. ఈ కార్యక్రమానికి కందుకూరు ప్రాజెక్టు నాయకులు రాజేశ్వరి, సరస్వతి, ప్రభావతి నాయకత్వం వహించారు. తక్షణమే అంగన్‌వాడీల సమస్యలను పరిష్కారం చూపాలని కోరారు. సిఐటియు ఎస్ ఏ గౌస్ పాల్గొన్నారు.



నెల్లూరులో..



ఉలవపాడులో..



కందుకూరులో..

ఉలవపాడు: జీతాలు పెంచాలని, ఇతర సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ ఉలవపాడు ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం వద్ద అంగన్‌వాడీల సమ్మె కొనసాగుతోంది. కందుకూరు నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు మంగళవారం శిబిరానికి వెళ్లి మద్దతు తెలిపారు. అంగన్‌వాడీల సమస్యలకు పరిష్కారం చూపాలన్నారు. మండల పార్టీ అధ్యక్షులు రాచగర్ల సుబ్బారావు, గ్రామ పార్టీ అధ్యక్షుడు అంచుపోగు వాసు, ఎంపిటిసి దార యలమందమ్మ, క్లస్టర్ ఇంచార్జ్ లు బెల్లం కృష్ణమోహన్, పొటుబోయిన శ్రీనివాసులు, సుదర్శి శ్రీనివాసులు ఉన్నారు.

ఎస్ఎస్ఎ ఉద్యోగుల సమ్మె

ప్రజాశక్తి -నెల్లూరు: రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి సర్వశిక్ష అభియాన్ కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల న్యాయమైన సమస్యలను పరిష్కారం చూపకపోతే ఈ నెల 5వ తేదిన విజయ వాడలోని ఎస్‌పిడి కార్యాలయం ముట్టడిస్తామన్నారు. మంగళవారం నాటికి సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల నిరవధిక సమ్మెకు 14వ రోజుకు చేరింది. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సర్వశిక్ష అభియాన్ కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు నగరంలోని కలెక్టరేట్ ఎదుట తమ మెడకు ఉరితాళ్ళు వేసుకొని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జెఎసి నాయకులు మాట్లాడుతూ విద్యాశాఖ మంత్రివర్యులు పేరుకు మాత్రమే చర్చలకు పిలిచి మా ప్రధానమైన డిమాండ్లు పట్ల ఏమాత్రం చర్చించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి సమగ్ర శిక్ష ఉద్యోగులను విద్యాశాఖలో విలీనం చేసి రెగ్యులర్ చేయాలన్నారు. రాష్ట్ర కమిటీ, జెఎసి నాయకత్వం పిలుపు మేరకు నేడు ఆర్‌డిఓ కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెఎసి నాయకులు సమగ్ర శిక్ష ఉద్యోగులు పాల్గొన్నారు.



నినాదాలు చేస్తున్న ఉద్యోగులు

మున్సిపల్ కార్మికుల నిరవధిక సమ్మె

కార్మికులను అరెస్టు చేసిన పోలీసులు



నెల్లూరు : హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మున్సిపల్ కార్మికులు రాష్ట్ర వ్యాప్తంగా చేస్తున్న నిరవదిక సమ్మె మంగళవారం నాటికి 8వ రోజుకు చేరింది. నగరంలో ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో కార్మికులు నిర్వహిస్తున్న సమ్మెలో ఉద్రిక్తత నెలకొంది. కార్పొరేషన్ అధికారులు పోటీ కార్మికులను విధుల్లోకి తీసుకొచ్చి విజయమహల్ గేటు వద్ద చెత్త తొలగిస్తున్నారు. సమ్మెలో ఉన్న మున్సిపల్ కార్మికులకు ఈ సమాచారం తెలియడంతో హుటాహుటిన ఆ ప్రాంతానికి చేరుకున్నారు. చెత్తను తొలగిస్తున్న పోటీ కార్మికులతో మున్సిపల్ కార్మికులు వాగ్వివాదానికి దిగారు. ఆ సమయంలో పక్కనే ఉన్న హెల్త్ ఆఫీసర్, పోలీసు అధికారులు ఇరువురి మధ్యకు చేరుకొని చెత్తను తొలగించే కార్మికులకు అడ్డరావద్దంటూ వాగ్వివాదానికి దిగారు. ఆ సమయంలో తోపులాట జరిగింది. మహిళా కార్మికులపై దాడి జరిగిందంటూ ఆగ్రహంతో ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ స్వతంత్ర పార్కు వద్దకు చేరుకొని ఆందోళన చేపట్టారు. తమకు అన్యాయం చేయవద్దని, తమ కడుపు కొట్టవద్దని బ్రతిమిలాడుకుంటే దాడులకు పాల్పడటం ఎంత వరకు న్యాయమని ప్రశ్నించారు. మున్సిపల్ కార్మికులు చేస్తున్న నిరవదిక సమ్మె కార్యక్రమానికి హాజరైన జనసేన నాయకత్వం సంపూర్ణ మద్దతును ప్రకటించింది.ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) నెల్లూరు నగర కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిం చారు.. ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు కత్తి శ్రీనివాసులు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నెల్లూరు నగర అధ్యక్ష,కార్యదర్శులు ఎం అశోక్,ఆర్ ఎం సునీల్, నాయకులు ముని మోహన్ బాబు,కష్ణ,బాలు శ్రీనివాసులు,మరియన్న వెంకటయ్య,జయ కుమార్,నాగేశ్వరరావు, మనోజ్,భాగ్యమ్మ, కొండమ్మ, కామాక్షమ్మ, సలోమి ఉన్నారు.

పింఛన్ల పెంపు ఘనత చంద్రబాబుదే..

కందుకూరు : సిఎం జగన్మోహన్‌రెడ్డి సిఎం అయ్యాక విడతలవారీగా 1000 రూపా యలు పెన్షన్ పెంచడానికి 5 ఏళ్ల కాలపరిమితి పట్టిందని నెల్లూరు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే ఎద్దేవా చేశారు. 2014లో తవ నేత చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయ్యాకు రూ. 200ఉన్న పెన్షన్ ఏకకాలంలో 2000 వేల రూపాయలు , వికలాంగులకు 3000 రూపాయలు పెంచడమే కాకుండా నూతనంగా డప్పు కళాకారులు , చర్మకారులు , ఒంటరి మహిళలు, కల్లుగీత కార్మికులకు పెన్షన్ ఇచ్చిన ఘనత ఆయనకే దక్కిందన్నారు.

ఎంఎల్‌సి శ్రీకాంత్‌కు శుభాకాంక్షలు

కందుకూరు : ఎంఎల్‌సి కంచర్ల శ్రీకాంత్‌కు పట్టణ తెలుగు మహిళ ఆర్గనైజింగ్ సెక్రటరీ కంసాని మయూరి శుభాకాంక్షలు తెలిపారు. కంచర్ల శ్రీకాంత్‌ను తన కార్యా లయంలో ఆమె మంగళవారం కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

ఎంఎల్‌ఎ మహీధర్‌రెడ్డికి ధన్యవాదాలు



కందుకూరు : కందుకూరులో జనార్ధన స్వామి ఆలయ ఛైర్మన్ రావులకొల్లు బ్రహ్మానం దం ఎంఎల్‌ఎ మహీధర్ రెడ్డికి పుష్పగుచ్ఛాన్ని అందజేసి మంగళవారం ధన్యవాదాలు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. బ్రహ్మానందం మాట్లాడుతూ తనపై నమ్మకంతో తనని వైసిపి పట్టణ ప్రధాన కార్యదర్శిగా నియమించినందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి, ఎంఎల్‌ఎ మహీధర్ రెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు. వైసిపి నాయకులు ముప్పవరపు కిషోర్, పాశం కొండయ్య, మహబూబ్ బాషా, చనుమాలు కోటేశ్వరరావు, నరసయ్య ఉన్నారు.

చంద్రబాబు సభను జయప్రదం చేయండి : ఇంటూరి

కందుకూరు : రా..కదలిరా కార్యక్రమంలో భాగంగా 5న కనిగిరిలో నారా చంద్రబాబు నా యుడు బహిరంగ సభ జరగనున్న నేపథ్యంలో కనిగిరిలో సభా ఏర్పాట్లను మంగళ వారం ఆ జిల్లా నాయకులతో కలిసి కందుకూరు నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన ఉమ్మడ ప్రకాశం జిల్లాలో జరిగే టిడిపి అధినేత చంద్రబాబు సభను జయప్రదం చేయాలన్నారు.

ఎంఎల్‌ఎకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

కందుకూరు : ఎంఎల్‌ఎ మానుగుంట మహీధర్ రెడ్డికి కందుకూరు మండల నాయకులు మంగళవారం కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కరోనా మహమ్మారి విజంభిస్తున్న సమయంలో కందుకూరు నియోజకవర్గం లోని ప్రజల్లో నెలకొన్న భయాందోళన తొలగించేందుకు క్వారంటైన్ సెంటర్లు ఏర్పాటు చేసి, మెరుగైన వైద్యం అందించడంతోపాటు మనోధైర్యం నింపారని తెలిపారు.. గ్రామాలలో సైడ్ కాలవలు, రోడ్లు, నూతన భవనాలు, ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణాలకు కోట్లాది రూపాయలు నిధులు మంజూరు చేయించారని వివరించారు. విక్కిరాలపేట సర్పంచ్ ప్రతినిధి వైసీపీ మండల అధ్యక్షులు గంగవరపు వెంకటరావు, కొండికందుకూరు సర్పంచ్ కుమ్మర బ్రహ్మయ్య, కోవూరు సర్పంచ్ ఆవుల మాధవరావు, వలేటివారిపాలెం జెడ్‌పిటిసి ప్రతినిధి ఇంటూరి హరిబాబు, ఓంకారం ఉన్నారు.

దరఖాస్తులకు పరిష్కారం చూపాలి : కలెక్టర్

ప్రజాశక్తి-నెల్లూరు : ఓటర్ల జాబితా తయారీకి సంబంధించి అక్టోబర్ 27 నుంచి డిసెంబర్ 9 వరకు వచ్చిన దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎం హరి నారాయణన్ ఎన్నికల అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం ఈఆర్వోలు, ఏఈఆర్ఓ లతో ఓటరు జాబితాఐ కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్‌లో సూచనలు చేశారు.

ఎసిబి వలలో ట్రాన్స్‌కో ఎఇ

లైన్‌మెన్, ఆపరేటర్ కూడా..

ప్రజాశక్తి-జలదంకి : జలదంకి ఎలక్ట్రికల్ సబ్‌స్టేషన్ ఎఈ, లైన్‌మెన్, షిఫ్ట్ ఆపరేటర్‌పై ఎసిబి అధికారులకు చిక్కారు. మంగళశారం ఎసిబి అధికారులు దాడులు చేశారు. 20వేల రూపా యలు లంచం తీసుకుంటూ జలదంకి మండలం, తిమ్మసముద్రం గ్రామానికి చెందిన దివి నరసింహారావు అనే రైతు కావలిలో నివాసముంటున్నాడు. తనకు ఎకరా 26 సెంట్లు పొలం మెట్ట ఉంది. ఆ పొలంలో బోరు వేసుకున్నాడు. మోటారుకు విద్యుత్ కనెక్షన్ కావాలని ట్రాన్స్‌కో ఏఈ చంద్రశేఖర్‌ను ఆరేడునెలల కిందట సంప్రదించారు. ఏఈ చంద్రశేఖర్, కేశవరం సచివాలయం లైన్‌మెన్ వాక అశోక్ కుమార్ రెడ్డి ఆ రైతును రూ.30వేలు ఇవ్వాలని, దాంతోపాటు విఆర్‌ఒ సర్టిఫికెట్ కూడా ఇవ్వాలని ఆ రైతును డిమాండ్ చేశారు. దీంతో ఆ రైతు ఎసిబి అధికారులను ఆశ్రయించాడు. స్పందించిన ఎసిబి అధికారులు మంగళవారం జలదంకిలోని కరెంట్ సబ్ స్టేషన్ దగ్గరకు వచ్చారు. రైతు దివి నరసింహారావు ఏఈని కలవగా ఎమి ఇన్ని రోజులు లేట్ చేశావని అడిగారు. వెంటనే నరసింహారావు నాకు డబ్బులు దొరకలేదు.. అందుకే లేటుగా వచ్చాను అని సమాధానం చెప్పాడు. . డబ్బులు తెచ్చాను అని చెప్పగా రూ.20వేలు విద్యుత్ శాఖ షిఫ్ట్ ఆపరేటర్ సాన ఏడుకొండలు సాంబశివరావుకు ఇవ్వమని చెప్పాడు. అతనికి రూ.20వేలు డబ్బులు ఇస్తుండగా ఎసిబి డి.ఎస్.పి జిఆర్‌ఆర్ మోహన్ తమ సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించారు. 20వేల లంచం తీసుకుంటున్న వారిని అదుపులోకి తీసుకున్నారు. సిఐలు శ్రీనివాస్, విజయ్ కుమార్, కిరణ్, ఆంజనేయ రెడ్డి ఉన్నారు.




'బాబు ష్యూరిటీ -భవిష్యత్తుకు గ్యారెంటీ'



ప్రజాశక్తి- లింగసముద్రం : రాష్ట్ర అభివృద్ధి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యపడుతుందని ప్రకాశం జిల్లా టిడిపి అధ్యక్షులు డాక్టర్ నూకసాని బాలాజీ పేర్కొన్నారు. మంగళవారం రాత్రి లింగసముద్రం మండలంలోని రామాక్రిషా ణపురంలో కందుకూరు టిడిపి ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ –భవిష్యత్తుకు గ్యారెటీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూల్చివేతలతో ప్రారంభమైన జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలన రాష్ట్రానికి వినాశకరంగా మారిందన్నారు. బడుబహీన వర్గాల ప్రజలపై దాడులు చేస్తు వారిని భయభ్రాంతులకు గురిచేశారని విమర్శించారు. విజన్ ఉన్న నాయకుడు చంద్రబాబు అని ఆయన్ను తిరిగి మళ్లి ముఖ్యమంత్రి చేసుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. టిడిపి ఇన్‌చార్జీ ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ కందుకూరు నియోజకవర్గంలో టిడిపిని ఆదరించాలని కోరారు. టిడిపి మండల అధ్యక్షులు వేముల గోపాలరావు, జనసేనా నాయకులు అడపా శ్రీనివాసులు,టిడిపి నాయకులు బచ్చు మాల్యాద్రి, ఆవుల మహేష్, చేంబేటి రమేష్, ప్రభాకర్,బచ్చు కొండలరావు,దిడ్డి కొండలరావు ,దిడ్డి మల్లిఖార్జున, జాజుల మనోజ్,చేంబేటి చిన్న, ప్రతాప్ ఉన్నారు.

'జగనన్న ఆరోగ్య సురక్ష'తో మెరుగైన వైద్య సేవలు



ప్రజాశక్తి-కందుకూరు : మాచవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని పాలూరు దొండపాడు సచివాలయంఖం జగనన్న ఆరోగ్య సురక్ష -2 కార్యక్రమాన్ని నెల్లూరు, తిరుపతి జిల్లాల పరిశీలకులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పబ్లిక్ హెల్త్, ఫ్యామిలీ వెల్ఫేర్ డైరెక్టర్ డాక్టర్ కే పద్మావతి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్షతో రాష్ట్రంలో పేద, మధ్యతరగతి ప్రజలు దీర్ఘ కాలిక , తదితర వ్యాధులతో బాధపడేవారు అందరికీ ఈ కార్యక్రమం ఉపయోగ పడుతుందన్నారు. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కందుకూరు ఉప జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ యం. ప్రియం వద, మాచవరం ప్రాథమిక వైద్యాధికారిణి డాక్టర్ ఎస్. డి. జువేరియా భాను ,ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు. తొలుత కందుకూరు కొట్టారెడ్డి నగర్ తూర్పు వడ్డిపాలెం అర్బన్ హెల్త్ సెంటర్‌ను సందర్శించారు. ఆమెను డాక్టర్ ఎం ప్రియంవద శాలు వాతో సత్కరించారు. అర్బన్ వైద్యాధికారిణి డాక్టర్ బ్యూలా గ్రేస్, ఎంపీహెచ్వో షేక్ ఆరిఫుల్లా, డిపిఎం ఒకె వెంకటేశ్వర్లు , హెల్త్ సూపర్వైజర్ యం.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

నేటి నుంచి మున్సిపల్ కార్మికుల సమ్మె

ప్రజాశక్తి-కందుకూరు : నేటి నుంచి కందుకూరులోని మున్సిపల్ కార్మికులు తమ సమస్యల పరిష్కారం కోరుతూ సమ్మెలో దిగుతున్నట్లు సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బూసి సురేష్ బాబు, ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి వై ఆనందమోహన్, ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు కాకుమాని రవణమ్మలు తెలిపారు. స్థానిక ఓవిరోడ్డులోని మున్సిపల్ పారిశుద్ధ కార్మికుల మాస్టర్ ప్రదేశంలో మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారానికి సమ్మెలో దిగుతున్నట్లు మున్సిపల్ పారిశుద్ధ కార్మికులతో చర్చించారు.

మాక్ పోలింగ్



ప్రజాశక్తి - లింగసముద్రం : ప్రజలకు ఓటు వేసే విధానం గురించి ప్రజలకు అవగాహన కల్పించడానికి మాక్ పోలింగ్‌ను నిర్వహించారు.మంగళవారం లింగసముద్రంలోని కోటయ్య సమాధి వద్ద ఈవిఎంలను ఏర్పాట్లు చేసి ప్రజల చేత ఓటు వేయించారు.ఈ సందర్భంగా తహశీల్దార్ టి.ప్రసాద్ మాట్లాడుతూ తొలిసారి ఓటు వేసే వాళ్లకి అవగామన కల్పించాలని ఉద్ధేశ్యంతో ఈకార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు.అదే విధంగా ప్రజలు వాళ్లు వేసే ఓటు పడుతుందా లేదా అని తెలుసుకోవచ్చని చెప్పారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకొని వారికి ఉన్న అనుమానాలను నివృత్తి చేసుకోవచ్చని వివరించారు.

క్రీడాకారుడికి 'మానుగుంట' అభినందనలు


ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు టిఆర్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇంటర్ సెకండియర్ చదువుచున్న చదలవాడ హేమంత్ ఉమ్మడి ప్రకాశం జిల్లా బాస్కెట్ బాల్ జట్టుకి ఎంపికయ్యారు. చిత్తూరు జిల్లా మదనపల్లిలో జరిగిన రాష్ట్రస్థాయి 67వ స్కూల్ గేమ్స్ అండర్ – 19 బాస్కెట్‌బాల్ రాష్ట్ర చాంఫియన్‌షిప్‌లో పాల్గొని ప్రతిభ కనపరిచి ఆంధ్రప్రదేశ్ జట్టుకి ఎంపికైన పంజాబ్ రాష్ట్రంలోని పాటియాలలో జరిగే 67వ జాతీయస్థాయి బాస్కెట్ బాల్ చాంఫియన్‌షిప్ పోటీలలో ఈ నెల5 వ తేదీ నుంచి 12 వరకు జరిగే పోటీల్లో పాల్గొననున్నారు. ఈ సందర్భంగా చదలవాడ హేమంత్ ఎంఎల్‌ఎ మానుగుంట మహీధర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఎ మాట్లాడుతూ జాతీయ స్థాయి పోటీలలో ప్రతిభ కనపరిచి ఎపికి, కళాశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు కళాశాల వ్యాయామ అధ్యాపకులు తొట్టెంపూడి సుబ్బారావు, హేమంత్ తల్లి కామాక్షి నాయుడు పాల్గొన్నారు.

లక్కీడ్రా విజేతలకు బహుమతులు



ప్రజాశక్తి - లింగసముద్రం : నూతన సంవత్సరం సందర్భంగా లింగసముద్రంలోని వెంకటేశ్వర బేకరీ వారు భారీ లక్కీ డ్రాను పెట్టారు. దీంతో భారీ సంఖ్యలో కేక్‌లను కొనుగోలు చేశారు. మంగళవారం బేకరీ యజమాని రాయళ్ల ప్రసాద్ లక్కీ డ్రాను తీశారు. ఈ లక్కీ డ్రాను మండల కోఆప్షన్ సభ్యులు షేక్ షఫి తీశారు. మొదటి బహుమతి ఫ్రిజ్ కొండాపురం మండలం శాయిపేట గ్రామానికి చెందిన తల్లపల సాయి గెల్చుకున్నారు. రెండో బహుమతి టివిని కొండాపురం మండలం తూర్పుపాలెం గ్రామానికి చెందిన వారికి వచ్చింది. మూడో బహుమతి వాషింగ్ మిషన్ ఇవే కాకుండా మరికొన్ని బహుమతుల రూపంలో హట్ బాక్సులను లక్కీ డ్రాలో వెలుపొందిన వారికి షేక్ షఫి, ప్రసాద్ దంపతులు అందజేశారు. వెంకటేశ్వర బేకరీ యజమాని రాయళ్ల ప్రసాద్ ఉన్నారు.

లైన్‌మెన్లకు ప్రొబేషన్ డిక్లర్ చేయాలి



నెల్లూరు : రాష్ట్రంలోని మూడు డిస్కాంల్లో 2019 అక్టోబర్ రెండవ తేదిన 7329 మందిని గ్రేడ్–2 జెఎల్‌ఎం (ఎనర్జీ అసిస్టెంట్లను) అప్పటి ప్రభుత్వం నియమిం చిందని, వారందరికి ప్రొబేషన్ డిక్లేర్ చేయానలి యూనైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. మంగళవారం నగరంలోని సిఐటియు జిల్లా కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. రాష్ట్ర కన్వీనర్ పెంచలప్రసాద్ మాట్లాడారు. జిల్లా అధ్యక్షులు షస్త్రక్ రసూల్, కార్యదర్శి వై. సునీల్ కుమార్ , కోశాధికారి బి.ప్రసన్నకుమార్, ఎం.క్రిష్ణ, వేణు, రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

మందులు పంపిణీ

ప్రజాశక్తి - లింగసముద్రం : చినపవని సచివాలయం పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష–2 కార్యక్రమం మంగళవారం జరిగింది.కందుకూరు డిఎల్‌డిఓ పద్మజ జగనన్న ఆరోగ్య సురక్షా గురించి దీర్ఘకాల వ్యాదుల గురించి అసంక్రమిత వ్యాధులు గురించి అవగాహన కల్పించారు.పౌష్టికాహరం ఎలా తీసుకోవాలో వివరించారు.ఈ కార్యక్రమంలో 329 మందికి వివిధ వైద్య పరీక్షలు నిర్వహించారు.మండల వైద్యాదికారి డాక్టర్ రమేష్ ఆద్వర్యంలో నలుగురు వైద్యులు డాక్టర్ అనురాధ,డాక్టర్ తులసిరామ్, డాక్టర్ నాగమణి,డాక్టర్ మురళి కృష్ణారెడ్డి ప్రజలకు వైద్య పరీక్షలు చేసి మందులను అందజేశారు. తహశీల్దార్ టి.ప్రసాద్,ఎంపిడిఓ యు. శేషుబాబు, సర్పంచ్ దామా సీతారామయ్య,సిహెచ్ఓ శ్రీనివాసులు,తదితరులు పాల్గొన్నారు.



రైతు ఆత్మహత్యాయత్నం

నెల్లూరు: కలెక్టరేట్ ఎదుట కావలి మండలం మద్దూరు పాడు గ్రామానికి చెందిన రైతు వెంకటరామయ్య ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. మంగళవారం ఈ ఘటన కలెక్టరేట్ ఎదుట చోటు చేసుకోవడంతో రైతు సమస్యను తెలుసుకొని పరిష్కరించాలని జిల్లా అధికారులను కలెక్టర్ ఎం.హరినారాయణన్ ఆదేశించారు. తనకు చెందిన ఎకరా 14 సెంట్ల భూమిని మరోకరు ఆక్రమించుకొని తనను వేదింపులకు గురిచేస్తున్నారని, అధికారులు పరిశీలించి తనకు న్యాయం చేయాలని ఇప్పటికే పలు మార్లు సంబంధిత శాఖ అధికారులను వేడుకున్నానని, స్పందన కానరాకపోవడంతో ఈ చర్యలకు పాల్పడినట్లు బాధితులు ఆవేదన వ్యక్తం చేశాడు. తనతోపాటు తెచ్చుకున్న డీజల్‌ను నెత్తిమీద పోసుకోని నిప్పంటించుకొనే ప్రయత్నం చేయగా చుట్టుప్రక్కల ఉన్న ప్రజలు చూసి ఆ ప్రయత్నాన్ని అడ్డుకున్నారు.

పింఛన్లు పంపిణీ

పొదలకూరు : దేశంలో ఎక్కడా లేనివిధంగా పెద్దఎత్తున పింఛన్లను వాలంటీర్ల ద్వారా లబ్ధిదారుల ఇంటి వద్దకు చేరుస్తూ, ఇచ్చిన మాట ప్రకారం రూ. 3 వేలు పింఛన్ అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికే దక్కిందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో వైఎస్ఆర్ పెన్షన్ కానుక రూ. 3 వేలు పెంపు, నూతన పింఛన్ల మంజూరు కార్యక్రమంలో మంత్రి పాల్గొని మాట్లాడారు. డిఆర్‌డిఎ పిడి సాంబశివారెడ్డి, ఎంపిడిఒ నగేష్ కుమారి, తహశీల్దార్ వీర వసంత కుమార్, జెడ్‌పిటిసి తెనాలి నిర్మలమ్మ, వైసిపి మండల నాయకులు జి. గోపాల్ రెడ్డి, కె చిన్న బ్రహ్మయ్య, మద్దిరెడ్డి రమణారెడ్డి ఉన్నారు.

కందుకూరు : సామాజిక పింఛన్లకు 23. వేల కోట్లు సంవత్సరానికి ఖర్చు చేస్తున్న ఏకైక ప్రభుత్వం జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అని ఎంఎల్‌ఎ మహీధర్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం వైఎస్ఆర్ పెన్షన్ కానుక పెంపు కార్యక్రమం స్థానిక ఎంపిడిఒ కార్యా లయ ఆవరణంలో వేలాదిమంది సామాజిక పింఛన్ల పంపిణీ లబ్ధిదారుల సమక్షంలో జరిగింది. ఎంఎల్‌ఎ మహీధర్ రెడ్డి మాట్లాడారు. సబ్ కలెక్టర్ విద్యాధరి, ఎంపీడీవో విజయ శేఖర్, ఏడిఏ అనసూయ ,ఏవో. రాము,ఎంపిపి ఇంటూరి సుశీల, జెడ్పిటిసి అనసూర్య, ఎంపిటిసిలు, సర్పంచులు పాల్గొన్నారు.

న్యాయవాదుల రాస్తారోకో



ప్రజాశక్తి-కందుకూరు : ప్రజా వ్యతిరేక భూయాజమాన్య చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని కోరుతూ కందుకూరు పోస్ట్ ఆఫీస్ సెంటర్ లో మంగళవారం న్యాయవాదులు రాస్తారోకో చేశారు. న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు ఎం మల్లికార్జునరావు మాట్లాడారు. 2022 భూయాజమాన్య హక్కు చట్టం తెచ్చారన్నారు. ఈ చట్టం వల్ల ప్రజలకు తీవ్ర నష్టం కలుగుతుందన్నారు. కార్యక్రమంలో న్యాయవాదుల ఒలేటి శ్రీధర్ నాయుడు ,కే మల్లికార్జునరావు, టీ తిరుమలరావు, పి మురళి, సిహెచ్ హరికష్ణ బెజవాడ కష్ణయ్య ,ఎస్ శ్రీనివాసులు, షేక్ షంషుద్దీన్,బి సాయి శంకర్ ఉన్నారు.

కేబుల్ వైర్లు తొలగించాలి

కందుకూరు : కందుకూరు టౌన్ జనార్ధన స్వామి గుడి ప్రాంతంలోకనిగిరి రోడ్డు, పోస్ట్ ఆఫీస్ సెంటర్, రాజశేఖర్ రెడ్డి స్ట్రీట్, దివి లింగయ్య నాయుడు ఇంటి ప్రాంతం, పామూరు రోడ్ జంక్షన్, బలిజ పాలెం, వివిధ ప్రాంతాల్లో పాడైపోయిన ఇనుప స్తంభాల స్థానంలో సిమెంటు స్తంభాలు ఏర్పాటు చేశారు. ఎంఎల్‌ఎ మానుగుంట మహీధర్ రెడ్డి సహకారంతో ఇప్పటి వరకు గత 4 నెలల కాలములో రూ. 20 లక్షల ఖర్చుతో 70 స్తంభాలు ఏర్పాటు చేసినట్లు ఎఇ టివి నరసింహం తెలిపారు. పాత స్తంభాలు తొలగించేదుకు కేబుల్ వైర్లు అడ్డంకిగా ఉనానయి. ఈ నేపథ్యంలో కేబులు వైర్లు కొత్తగా ఏర్పాటు చేసి ఉన్న స్తంభాల మీదకు ఈనె4. సాయంత్రం లోపు మార్చుకోవాలన్నారు. అలా మార్చుకొని వారి కేబుల్ వైర్లు స్తంభాలు తొలగిం చినప్పుడు డ్యామేజ్ అయితే విద్యుత్ శాఖకు ఎటువంటి సంబంధం ఉండదన్నారు. ఈ విషయాన్ని కేబుల్ ఆపరేటర్లు గమనించాలని టివి నరసింహం తెలిపారు.

పేదలకు చీరలు పంపిణీ

కందుకూరు : కందుకూరు నియోజకవర్గ ఐటీడీపీ అధ్యక్షులు షేక్.మున్నా జన్మదినోత్సవాన్ని కందుకూరు ఐ.ఎఫ్.సి ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ఊరిబయట గుడిసెలలో ఉండే పేదల మధ్య మంగళవారం జరుపుకున్నారు. మహిళలకు చీరలు పంపిణీ చేశారు. మున్నా మాట్లాడారు. నెల్లూరు పార్లమెంట్ తెలుగు యువత కార్యదర్శి షేక్ రుబి , ఫౌండేషన్ ప్రెసిడెంట్ సాజిద్,సెక్రెటరీ షంషేర్ పాల్గొన్నారు.

మత్స్యకార కుటుంబానికి సాయం

కందుకూరు : ముత్తరాశిపాలెంకు చెందిన మత్స్యకార మహిళ కొండెబోయిన చెన్నమ్మ అనారోగ్యం కారణంగా సోమవారం రాత్రి మతి చెందారు. మత్స్యకారుల సంఘం అధ్యక్షుడు కొంగల నాగరాజు సంఘంలోని సభ్యులతో కలిసి చెన్నమ్మ భౌతికఖాయానికి నివాళులు అర్పించారు. మత్స్యకార సంఘం తరపున రూ. 10వేల ఆర్థిక సాయాన్ని వారి కుటుంబానికి అందజేశారు. వారికి అండగా వుంటామని సంఘం అధ్యక్షుడు కొంగల నాగరాజు తెలిపారు. మోసంగి కోటేశ్వరరావు, కొండెబోయిన శ్రీనువాసులు ఉన్నారు.

ఆరోగ్యానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం : రాష్ట్ర ప్రభుత్వం ప్రజా ఆరోగ్యానికి పెద్ద పీట వేస్తూ, పేద ప్రజలకు ఆరోగ్య భరోసా కల్పించాలన్న లక్ష్యంతో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలు నిర్వహిస్తునట్లు జిల్లా కలెక్టర్ ఎం.హరి నారాయణన్ పేర్కొన్నారు. మంగళవారం పెనుబల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన 2వ విడత జగనన్న సురక్ష వైద్య శిబిరం"ను కలెక్టర్ హరినారాయణన్ సందర్శించి రిజిస్ట్రేషన్ ప్రక్రియ, ఏర్పాటుచేసిన హెల్ప్ డెస్క్, స్పాట్ సర్వే కౌంటర్, రిజిస్ట్రేషన్, కేస్ షీట్, ల్యాబ్ టెస్టింగ్ కౌంటర్స్, ఓపి తదితర ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వైద్య పరీక్షలు చేసుకునేందుకు వచ్చిన గ్రామస్తులతో మాట్లాడి వారికి అందుతున్న వైద్య సదుపాయాల గురించి ఆరా తీశారు. కలెక్టర్‌వెంట జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. పెంచలయ్య, తహశీల్దార్ సుధీర్, సచివాలయ సిబ్బంది, ఆశా వర్కర్లు వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

ఎరువుల వినియోగంపై అవగాహన

ప్రజాశక్తి-అనంతసాగరం : మండలంలోని లింగంగుంటలో వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ ఆధ్వర్యంలో జీవన ఎరువుల వినియోగంపై ప్రదర్శన క్షేత్రం ఏర్పాటు చేసి రైతులకు అవగాహన కల్పించారు. ఆత్మ ప్రాజెక్టు డైరెక్టర్ దొరసానమ్మ పాల్గొని మాట్లాడుతూ నత్రజని భాస్వరం పొటాషియం జీవన ఎరువులు వాడటం ద్వారా ఒక ఎకరాకు వాడే ఎరువులను 25శాతం వరకు తగ్గించుకొని అదే దిగుబడిని పొందవచ్చన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ ప్రాజెక్టు డైరెక్టర్ శివన్నారాయణ, కెవికె పంటల రక్షణ శాస్త్రవేత్త డాక్టర్ కిరణ్ కుమార్ రెడ్డి, ఎడిఎ దేవసేనమ్మ, మండల వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి, ఎంఇఒ వై.వెంకటరామయ్య, లింగంగుంట అగ్రికల్చర్ అసిస్టెంట్ వి.నాగేంద్ర పాల్గొన్నారు.

కావలిలో జనసేనకు విజయావకాశం



ప్రజాశక్తి-కావలి : 2024 ఎన్నికల్లో కావలిలో జనసేన పార్టీకి విజయావకాశాలు మెండుగా ఉన్నాయని జనసేన జాతీయ మీడియా కోఆర్డినేటర్, కాంఫ్లిక్ట్ మానేజిమేంట్ హెడ్ అజయ్‌కుమార్ పేర్కొన్నారు. మంగళవారం కావలి జనసేన కావలి నియోజకవర్గ ఇన్‌ఛార్జి అళహరి సుధాకర్ ఆయనను హైదరాబాద్‌లోని వారి స్వగృహంలో కలిసి, శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం ఇచ్చి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ కావలిలో నూతనంగా ప్రారంభించబోతున్న జనసేన పార్టీ ఆఫీస్ ఓపెనింగ్ భారీగా చేస్తామని కావున తప్పక హాజరు కావాల్సిందిగా ఆహ్వానించారు.

అనుమానాస్పద స్థితిలో యువకుడు మృతి

ప్రజాశక్తి-ఇందుకూరుపేట : మండలంలోని నరసాపురం గ్రామంలో అనుమాదనాస్పద రీతిలో ఓ యువకుడు మృతి చెందిన ఘటన మంగళవారం చోటుచేసుకుంది. మృతుడు నరసాపురం గ్రామానికి చెందిన రాగి సంతోష్ (18)గా గుర్తించారు. స్థానికులు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కోవూరు సిఐ శ్రీనివాసరావు ఎస్ఐ వీరేంద్రబాబులు తమ సిబ్బందితో ఘటన స్థలానికి చేరుకున్నారు. పురుగుల మందు తాగి మృతి చెందినట్లు పోలీసులు గుర్తించారు. మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. సంతోష్ మృతిపై తల్లిదండ్రులు కుటుంబ సభ్యులు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. అతనే చనిపోయాడా.. లేక ఎవరైనా చంపేసి అక్కడ పడేశారా.. అన్న అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

ఇళ్ల పట్టాలు పంపిణీ

ప్రజాశక్తి-అల్లూరు : పేదల ఇళ్ల పంపిణీని లక్కీడ్రాతో నిర్వహిస్తున్నట్లు ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని తూర్పు గోగులపల్లి గ్రామ పంచాయతీలో జగనన్న పట్టాల పంపిణీ కార్యక్రమానికి విచ్చేసిన ఎంఎల్ఎను అక్కడ ప్రజలు కార్యకర్తలు నాయకులు మేళతాలతో స్వాగతం పలికారు. అనంతరం 73 కుటుంబాలకు ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారు. ఆర్‌డిఒ శీనానాయక్, ఎంపిడిఒ వి.జ్యోతి, తహశీల్దార్ చంద్రశేఖర్, ఇఒపిఆర్‌డి పెంచల్ వీరేందర్, జిల్లా వైసిపి జిల్లా కమిటీ సభ్యులు నీలం సాయికుమార్, ఎఎంసి వైస్ చైర్మన్ ఊటు శ్రీకాంత్, ఎంపిపి దర్శిగుంట శశిరేఖ, జెడ్‌పిటిసి వీణమ్మ, మండల మండల కన్వీనర్ బీద రమేష్ యాదవ్, మేడా శ్రీనివాసరెడ్డి, పవకుమార్ రెడ్డి, రఘు, కార్యకర్తలు పాల్గొన్నారు.

5న ప్రత్యేక విద్యుత్ అదాలత్

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక ఆత్మకూరు వారి ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ప్రత్యేక విద్యుత్ అదాలత్ 5వ తేదీ శుక్రవారం ఉదయం 11.30 గంటల వరకు ఆత్మకూరు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వారి కార్యాలయం కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు చైర్ పర్సన్ వి.శ్రీనివాస ఆంజనేయ మూర్తి (రిటైర్డ్ జడ్జి) ఆర్థిక సభ్యులు కె.రామమోహనరావు, సాంకేతిక సభ్యులు ఎస్ఎల్ అంజనీ కుమార్, స్వతంత్ర సభ్యులు జి ఈశ్వరమ్మ అధికారులతో ఆపరేషన్ డివిజన్ పరిధిలోని ఆత్మకూరు, ఉదయగిరి సబ్ డివిజన్లు అన్నీ సెక్షన్లకు సంబంధించిన ప్రత్యేక విద్యుత్ అదాలత్ నిర్వహిస్తామన్నారు.

విన్నర్స్ జట్టుగా జె.బి.జట్టు

ప్రజాశక్తి-కావలి : కావలి విక్రమ సింహపురి యూనివర్సిటీ క్రికెట్ జోన్‌లో మంగళవారం జరిగిన ఫైనల్స్ మ్యాచ్లో జవహర్ భారతి, విక్రమ సింహపురి యూనివర్సిటీ కావలి జట్లు తలపడినాయి. విన్నర్స్‌గా జవహర్ భారతీ జట్టు, రన్నరప్‌గా విక్రమ సింహపురి యూనివర్సిటీ కావలి జట్టు విజయం సాధించారు. ఈ ట్రోఫీలను అందించడానికి కళాశాల ప్రిన్సిపాల్ చిలుమూరు శ్రీనివాసరావు టోర్నమెంట్ అబ్జర్వర్ డాక్టర్ ఆర్.మాల్యాద్రి, శ్రీనివాస్, ఫిజికల్ డైరెక్టర్ మణికంఠ, భాస్కర రావు, ఏడుకొండలు, శ్రీకాంత్ పాల్గొన్నారు.

రైతులు మెలకువలు పాటించాలి

ప్రజాశక్తి-కోవూరు : జిల్లాలో రబీ సీజన్లో మూడు లక్షల ఎకరాల్లో వరి సాగు 1.50 లక్షల ఎకరాల్లో ఇతర వంటలు రైతులు సాగు చేస్తున్నారని, దీనికి సంబంధించి పదివేల మెట్రిక్ టన్నులు ఎరువులు ఈ సీజనకు అవసరమని అంచనా వేసి ఇండెంట్ కూడా పెట్టడం జరిగిందని జిల్లా వ్యవసాయాధికారి సత్యవాణి అన్నారు. మండలంలోని పడుగుపాడు రైల్వే యార్డులో మంగళవారం ఆర్‌బికెలకు పంపేందుకు సిద్ధంగా ఉన్న లారీ లోడ్లను ఆమె పరిశీలించారు. కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు సుజాత, సహాయ వ్యవసాయ సంచాలకులు సర్వోజీరావు, మండల వ్యవసాయాధికారిణి ఇందిరావతి, వీఏఓలు ఉన్నారు.

నిరోధక టీకాలను వినియోగించుకోవాలి

ప్రజాశక్తి-కోవూరు : కోవూరు పశు సంవర్ధక శాఖ సబ్ డివిజన్ పరిధిలో కోవూరు, విడవలూరు మండలాలకు సంబంధించిన పాడి రైతులు పశువులకు గాలికుంటు వ్యాధి నిరోధక వేయించుకోవాలని పశు సంవర్ధక శాఖ సహాయ సంచాలకులు డాక్టర్ కష్ణమౌర్య తెలిపారు. కోవూరు పశు సంవర్ధక శాఖ సబ్ డివిజన్ పరిధిలో మంగళవారం ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఆరోగ్యంపై సిఎం ప్రత్యేక దృష్టి

ప్రజాశక్తి-కోవూరు : రాష్ట్రంలోని పేద, బడుగు బలహీన వర్గాల ప్రజలకు మెరుగైన కార్పొరేట్ స్థాయి వైద్యం అందించాలనే ఉద్దేశంతోనే రూ.5 లక్షలు ఉన్న ఆరోగ్యశ్రీని రూ.25 లక్షలకు పెండేలా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చర్యలు తీసుకున్నారని రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి సభ్యులు నిరంజన్‌బాబురెడ్డి అన్నారు. కోవూరు మండలం చెర్లోపాలెం గ్రామ సచివాలయ పరిధిలో మంగళవారం జగనన్న ఆరోగ్య రక్ష-2 కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపిడిఒ శ్రీహరి, వైస్ ఎంపిపి నరసింహులురెడ్డి పడుగుపాడు సొసైటీ చైర్మన్ ఆర్.మల్లికార్జున్‌రెడ్డి, డాక్టర్ నిరంజన్, ఇఒపిఆర్‌డిలు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో వైద్యులు కె. సుశీల, డాక్టర్ వి. ప్రదీప్, డాక్టర్ లక్ష్మీప్రసన్న, కె. సరసమ్మ, పీహెచ్ఎన్ కె.కష్ణమ్మ, ఎంపీహెచ్ఎన్ ఇలియాజ్, ఐసీడీఎస్ సూపర్వైజర్ ప్రమీల, పంచాయతీ కార్యదర్శి హేమలత, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలున్నారు.

నేటి నుంచి క్రికెట్ పోటీలు

ప్రజాశక్తి-కోవూరు : మండలంలో బుధవారం నుంచి సచివాలయ స్థాయి క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ శ్రీహరి తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఫిజికల్ డైరెక్టర్లు, పీఈటీలు కొత్తూరులోని కెఎస్ఎన్ కళాశాల క్రీడా మైదానాన్ని, నేతాజీ నగర్లో ఉన్న క్రీడా మైదానాన్ని నిశితంగా పరిశీలించారు. పరిశీలనలో ఎంఇఒ-2 వై.చెంచులక్ష్మమ్మ, ఫిజికల్ డైరెక్టర్లు మధుసూదన్‌రావు, దేవిక, డెలీలా, పిఇటిలు, వెంకటసుబ్బమ్మ, సాయితేజ, తదితరులున్నారు.

సాగునీటినీ పొదుపుగా వాడుకుందాం..

ప్రజాశక్తి-కొడవలూరు : సాగు నీటిని పొదుపుగా వాడుకుందామని డిసిఎంఎస్ చైర్మన్ వీరి చలపతిరావు రైతులను కోరారు. కొడవలూరు ఇరిగేషన్ కార్యాలయం ప్రాంగణంలో సాగునీటి వినియోగంపై కొడవలూరు, విడవలూరు మండలాల రైతులతో మంగళవారం సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఇరిగేషన్ డిఇఎన్ మధుసూదన్ కొడవలూరు బుచ్చి కోవూరు ఇరిగేషన్ ఏఈలు పార్థసారథి, వినయ్ కుమార్, వెంకటేశ్వర్లు, వర్క్ ఇన్‌స్పెక్టర్, కె.శంకర్, మండలాల రైతులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి క్యాలెండర్ ఆవిష్కరణ


క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎస్ఐ, ఎంపిడిఒ

ప్రజాశక్తి-వరికుంటపాడు : ప్రజాశక్తి నూతన క్యాలెండర్‌ను మంగళవారం ఎంపిడిఒ చేవూరు శ్రీదేవి, ఎస్ఐ కె.సుమన్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వార్తలను ఎప్పటికప్పుడు ప్రజలకు వార్తలను చేరువ చేస్తున్న ప్రజాశక్తి దినపత్రికను అభినందించారు. మరింత చేరువై ప్రజలకు మంచి వార్తలను అందిస్తారని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

వినూత్న రీతిలో అంగన్‌వాడీల ఆందోళనలు


ఇందుకూరుపేటలో ఉరితాళ్లతో అంగన్‌వాడీల ఆందోళన

ప్రజాశక్తి-ఇందుకూరుపేట : ప్రభుత్వం దిగొచ్చి తమ సమస్యలు పరిష్కరించేంత వరకు ఆందోళనలు విరమించబోమని అంగన్‌వాడీ కార్యకర్తలు ఇప్పటికే స్పష్టం చేశారు. గత 21 రోజు నుండి అంగన్‌వాడీ కార్యకర్తలు వినూత్న రీతిలో పలు రకాలుగా నిరసనలు చేపట్టారు. మంగళవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద 22వ రోజు అంగన్‌వాడీ కార్యకర్తలు వినూత్న రీతిలో మెడకు ఉరితాళ్లతో ఆందోళన చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా సిఐటియు అధ్యక్షులు టివివి ప్రసాద్ విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్‌వాడీల ప్రాణాలు పోతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని అసహనం వ్యక్తం చేశారు. పాదయాత్రలో ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరుతుంటే ఈ పాలకులకు పట్టదా అని ప్రశ్నించారు. అంగన్‌వాడీల డిమాండ్ల సాధనకు గత 21 రోజులుగా సమ్మె చేస్తున్న ప్రభుత్వంలో కనీస స్పందన లేదని మండిపడ్డారు. ఉద్యమాన్ని మరింత తీవ్ర పరిచి ఉన్న ఎంఎల్ఎలు, మంత్రుల నివాసాలను ముట్టడిస్తామని హెచ్చరించారు. తెలంగాణ కంటే ఎక్కువ వేతనం ఇస్తామని సిఎం ఇచ్చిన హామీ మేరకు వేతనాలు పెంచాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, ఫేస్ యాప్ విధానం రద్దు చేయాలని, పర్యవేక్షణ పేరుతో వేధింపులు ఆపాలని, గ్రాడ్యుటీ, పెన్షన్ అమలు చేయాలన్నారు. అదేవిధంగా 22 రోజుల దీక్షా సమయంలో కూడా వేతనాలు అంగన్‌వాడీలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అంగన్‌వాడీ సమస్యలు పరిష్కరించేంత వరకు సమ్మెను విరమించబోమని స్పష్టం చేశారు. జిల్లా ఆటో యూనియన్ అధ్యక్షులు మారుబోయిన రాజా, సిపిఎం మండల కార్యదర్శి మైపాటి కోటేశ్వరరావు, సిఐటియు నాయకులు గడ్డం అంకయ్య, వేగూరు వెంకయ్య, ఎస్.కె.చాన్‌బాషా, మనోహర్, దయాసాగర్, మాల్యాద్రి, అంగన్‌వాడీ వర్కర్ల నాయకులు శారదమ్మ, గీతాదేవి, మస్తానమ్మ, స్వర్ణమ్మ, సుగుణమ్మ, తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీల వినూత్న నిరసన

ప్రజాశక్తి-అనంతసాగరం : ప్రజానాట్య మండలి కళాకారుడు గద్దర్‌బాబు జగన్ మాస్క్ ధరించి అంగన్ వాడీలు అడిగిన ప్రశ్నలకు వినూత్నంగా సమాధానాలు ఇస్తూ నిరసన తెలిపారు. అంగన్‌వాడీల చేపడుతున్న నిరవధిక సమ్మె మంగళవారం 21వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి అన్వర్ బాషా మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తమ సమస్యలు వేతనాలు పెంచే విధంగా తమ సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవడం లేదని ఇప్పటికైనా అంగన్‌వాడీలతో చర్చలు జరిపి తమ న్యాయమైన సమస్యలను పరిష్కరిం చాలని డిమాండ్ చేశారు. జెవివి రాష్ట్ర కమిటీ సభ్యులు వేము పెంచలయ్య, ఐసిడిఎస్ అనంతసాగరం ప్రాజెక్టు అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు లక్ష్మి, సునీత, నూర్జహాన్, వసుంధర, సుబ్బమ్మ, భాగ్యమ్మ, వెంకట సుబ్బమ్మ, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.


సిఎం మాస్క్‌తో నిరసన


కావలిలో..

ప్రజాశక్తి-కావలి రూరల్ : అంగన్‌వాడీల డిమాండ్లను పరిష్కరించాలని రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన నిరవధిక సమ్మె మంగళవారం 22వ రోజుకు చేరింది. సమ్మె శిబిరానికి జన విజ్ఞాన వేదిక నాయకులు వచ్చి తమ పూర్తి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ బెజవాడ రవికుమార్ మాట్లాడుతూ మీ పోరాటం చాలా స్ఫూర్తి నిస్తున్నదని ఐక్యంగా 22 రోజుల నుండి పోరాటం చేస్తున్నారని ఈ పోరాటం ఇతర సంఘాలకు పోరాట స్ఫూర్తి నిస్తుందన్నారు. డిమాండ్లు సాధించుకునేంత వరకు వెనకడుగు వేయకుండా సిఐటియు అండతో పోరాడి సాధించుకోవాలని, పోరాటానికి జన విజ్ఞాన వేదిక కావలి పట్టణ శాఖ ఎప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వీరి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. శిబిరంలో అంగన్‌వాడీలు బాలు ఆటలు ఆడి ఉత్తేజపరిచారు. అంతేకాకుండా రోడ్డు వెంబడి వచ్చే పోయే ప్రజలను ఆకర్షించారు. కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక నాయకులు పి.జానకి రామ్, హరిణారపరెడ్డి, సిఐటియు నాయకులు పసుపులేటి పెంచలయ్య, వై.కృష్ణమోహన్, బి.కృష్ణయ్యతోపాటు అంగన్‌వాడీ యూనియన్ నాయకులు టీచర్స్ అండ్ హెల్పర్స్ పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


ప్రజాశక్తి-సీతారామపురం : రాష్ట్రంలోని లక్షలాదిమంది అంగన్‌వాడీ కార్యకర్తల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఎపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎస్.కె.రెహనా బేగం, జిల్లా అధ్యక్షురాలు సుజాతమ్మ, మండల సిఐటియు నాయకులు కోడె రమణయ్య డిమాండ్ చేశారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట అంగన్‌వాడీ కార్యకర్తలు చేస్తున్న దీక్ష 22వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని లక్షలాదిమంది అంగన్‌వాడీ కార్యకర్తలు రోడ్లపైకొచ్చి దీక్షలు చేయడానికి కారణం ప్రస్తుత ముఖ్యమంత్రి ఆనాడు ప్రతిపక్ష నేతగా ఉన్నప్పుడు అధికారంలోకి వచ్చిన వెంటనే అంగన్‌వాడీ కార్యకర్తల సమస్యలను పరిష్కరిస్తానని హామీనిచ్చి ఇప్పటికీ అమలు చేయక పోవడం వల్ల అంగన్‌వాడీ కార్యకర్తలు రోడ్లపైకి రావాల్సి వచ్చిందన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే అంగన్‌వాడీ కార్యకర్తలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి ఉద్యోగ భద్రతను కల్పించి, సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం రూ.26వేలు జీతం చెల్లించి టిఎ డిఎలను, రిటైర్మెంట్ బెనెఫిట్లను రూ.5లక్షలకు కొనసాగిస్తామని, ఆయాలను అర్హతను బట్టి అంగన్‌వాడీ టీచర్లుగా గుర్తించేలా శాసనసభలో ఎంఎల్ఎల ద్వారా పార్లమెంటులో ఎంపిల ద్వారా ప్రత్యేక చట్టం తీసుకొచ్చేలా చేస్తానని హామీనిచ్చారని వారు గుర్తు చేశారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి, శిశు సంక్షేమ శాఖ అధికారులు మంత్రులు అంగన్‌వాడీ కార్యకర్తలు నాయకులతో చర్చలు జరిపి సఫలీకృతమయ్యేలా చర్యలు తీసుకొని అంగన్‌వాడీ కార్యకర్తలకు అండగా ఉండాలని వారు కోరారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు ఆదిలక్ష్మి, మమత, ఝాన్సీ రాణి, రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.


సీతారామపురంలో..



నేటి కలెక్టరేట్ ముట్టడికి పిలుపు

ప్రజాశక్తి-వరికుంటపాడు : బుధవారం జరిగే కలెక్టరేట్ ముట్టడికి అంగన్‌వాడీ కార్యకర్తలు, హెల్పర్లందరూ పాల్గొని విజయవంతం చేయాలని సిఐటియు నాయకులు పిలుపునిచ్చారు. సమ్మెలో భాగంగా 22వ రోజు మంగళవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో జిల్లా సిఐటియు నాయకులు కార్యదర్శి రెహానా బేగం, అధ్యక్షురాలు సుజాతమ్మ హాజరయ్యారు. 22 రోజుల నుండి ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన లేకపోక 5వ తేదీ నుండి విధులకు హాజరువ్వాలని లేకపోతే కఠినమైన చర్యలు తీసుకుంటామని అంగన్‌వాడీలను బెదిరింపులకి పాల్పడు తున్నారని, కనీస వేతనం జిఒ ఇచ్చిన సమ్మెను విరమింప జేస్తామన్నా కూడా ప్రభుత్వంలో ఎలాంటి మార్పు లేదన్నారు. అందుకే బుధవారం జిల్లా కలెక్టరేట్ ముట్టడికి పిలుపునిచ్చామన్నారు. 5వ తేదీన తమకు ఎలాంటి ప్రక టన చేయకపోతే ఆమరణ నిరాహార దీక్షకు పూనుకుంటా మని తెలియజేశారు. కార్యక్రమంలో మండలం అధ్యక్షులు మట్టే హరి నారాయణ, షేక్ రజియా తదితరులున్నారు.


కోవూరులో..

ప్రజాశక్తి-కోవూరు : కోవూరులో అంగన్‌వాడీలు ఆఫీసు ఎదుట 22వ రోజు దీక్షలు జరిగాయి. వ్యవసాయ కార్మిక జిల్లాకమిటీ సభ్యులు గండవరపు విజయకుమార్ మాట్లాడుతూ ఎన్నికల ముందు అక్క,చెల్లెమ్మలు అన్న ముఖ్యమంత్రి అంగన్వాడీల పోరాటాలను కించపరిచే విధంగా ఆదేశాలు ఇస్తూ అధికారంలో ఉన్నామని అహంకారం పెరిగింది, ప్రజలే బుద్ధి చెప్పే రోజులు దగ్గరపడ్డాయన్నారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు శేషయ్య, సుబ్బారావు, అప్రోజ్, అంగన్ వాడీ నాయకులు, విజయమ్మ, శేషమ్మ, సుభాషిణి, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఉదయగిరిలో...

ప్రజాశక్తి-ఉదయగిరి : అంగన్‌వాడీల 22వ రోజు సమ్మెలో అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కార్యదర్శులు సుజాత రెహనా బేగం పాల్గొన్నారు. మంగళవారం తహశీల్దార్ కార్యాలయం ఎదుట అంగన్‌వాడీల ఆందోళనలో వారు పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ అరాచక పరిపాలనకు చరమగీతం పలకాలని సుమారు 22రోజులుగా ఆందోళన చేపడుతుంటే ప్రభుత్వం పట్టించుకోవడం బాధాకర మన్నారు. నెల్లూరులో చేపట్టే నిర్వాహక సమ్మెను ప్రతి ఒక్కరూ పాల్గొని జయప్రదం చేయాలన్నారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు కాకు వెంకటయ్య, ప్రాజెక్ట్ అధ్యక్షురాలు ప్రమీల, రమాదేవి, అంగన్‌వాడీలున్నారు.

భూ తగాదాలతోనే హత్యలు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : మర్రిపాడు మండలం భీమవరం గ్రామంలో భూతగాదాలతోనే ఇద్దరి హత్య చోటు చేసుకుందని డిఎస్‌పి కోటారెడ్డి తెలియజేశారు. మంగళవారం పట్టణంలోని సిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన వివరాలను వెల్లడించారు. ఇద్దరు హత్య కేసులో నిందితుడు ఎం.రఘురామిరెడ్డిని మంగళవారం మధ్యాహ్నం ఎఎస్‌పేట క్రాస్‌రోడ్డు వద్ద అరెస్టు చేసినట్లు తెలిపారు. నిందితుడు రఘురామిరెడ్డికి నందవరం రెవెన్యూ పరిధిలో సర్వేనెంబర్ 1058లో 2.26 ఎకరాలు పొలం అతని తాత పల్లెం వీరయ్య పేరుపై ఉందన్నారు. అతని పెదనాన్న కుమారుడు మందా రామరత్నాకర్ రెడ్డి తండ్రి పేరుపై సర్వే నెంబర్ 575లో 2.16 ఎకరాలు ఉందని తెలిపారు. అయితే పల్లెం వీరయ్య పేరుపై ఉన్న 2.26 ఎకరాలు భూమిని రఘురామిరెడ్డికి తెలియకుండా రామ రత్నాకర్ రెడ్డి తన పేరుపై మార్చుకున్నట్లు వివరించారు. ఆ విషయం తెలిసి రఘురామిరెడ్డి రామరత్నాకర్ రెడ్డిని అడగ్గా 575 సర్వే నెంబర్లు ఉన్న 2.16 ఎకరాల భూమి ఇస్తానని సాగు చేసుకోమని తెలిపారు. నాటి నుంచి ఈ భూమిని రఘురామిరెడ్డి చేసుకుంటూ తనతల్లి నాగమ్మ పేరుపై 2016లో పాస్ పుస్తకం కూడా పొందినట్లు తెలిపారు. ఆ పొలం తండ్రి పేరుపై ఉన్నదని రెవెన్యూ కార్యాలయాల చుట్టూ రామరత్నాకర్ రెడ్డి తిరిగినట్లు వివరించారు. నెల క్రితం రామరత్నాకర్ రెడ్డి, రఘురామరెడ్డి ఆధీనంలో ఉన్న భూమిని దున్ని పిల్లి పెసర సాగు చేసినట్లు తెలిపారు. పొలాన్ని ఎలా అయినా కాపాడుకోవాలని, రఘురామిరెడ్డి పిల్లి పెసర దున్ని మోటార్‌తో నీరు పెట్టినట్లు తెలిపారు. రామరత్నాకర్ రెడ్డి పొలం తనదని రెవెన్యూ అధికారులకు పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు వివరించారు. అర్జీ విషయమై డిసెంబర్ 28వ తేదీ విచారణకు రెవెన్యూ వారు రాగా వారి సమక్షంలో ఇరు వర్గాల వారు గొడవ పడినట్లు తెలిపారు. ఆ గొడవలో భార్య గాయపడి పడిపోవడంతో రఘురామి రెడ్డి కేజీ వీల్స్ ట్రాక్టర్‌తో రామరత్నాకర్ రెడ్డి వద్దకు వెళ్లి కేజీ వీల్స్ ఎక్కించి చంపినట్లు వివరించారు. అడ్డువచ్చిన రామరత్నాకర్ రెడ్డి ట్రాక్టర్ డ్రైవర్ శ్రీనివాసులను కూడా తెచ్చి చంపినట్లు తెలిపారు. ఆత్మకూరు సిఐ వేణు, మర్రిపాడు ఎస్ఐ విశ్వనాథ్ రెడ్డి, పోలీసులు దర్యాప్తు చేసినట్లు పేర్కొన్నారు.

కొనసాగుతున్న మున్సిపల్ కార్మికుల సమ్మె


కావలిలో, ఆత్మకూరులో వినూత్న రీతిలో ఆందోళన చేపడుతున్న మున్సిపల్ కార్మికులు

ప్రజాశక్తి-కావలి రూరల్

మున్సిపల్ కార్మికుల డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన నిరవధిక సమ్మె మంగళవారం 8వ రోజుకు చేరింది. ఈ మేరకు మున్సిపల్ కార్యాలయం వద్ద కార్మికులు నడుముకు మండలు కట్టుకొని ఆకులు తింటూ నిరసన వ్యక్తం చేశారు. అనంతరం సిఐటియు నాయకులు పసుపులేటి పెంచలయ్య మాట్లాడుతూ ప్రభుత్వం కార్మికులపై సానుకూలంగా స్పందించాలని ప్రభుత్వం నాలుగున్నర సంవత్సరాల నుండి వారి సమస్యలు పరిష్కరించలేదని పరిష్కరించాలని సమ్మె చేస్తున్నారని ఇప్పటికైనా వారి డిమాండ్లను కార్మికులను పర్మినెంట్, డైలీ కార్మికులను అవుట్ సోర్సింగ్‌లో చేర్చడం, గ్రాడ్యూటీ, రిటైర్మెంట్ బెనిఫిట్ రూ.5లక్షలు, 62 సంవత్సరాలు వయసు పెంపు, కనీస వేతనం రూ.26వేలు, ఆప్కాస్ నుండి మినహాయించాలని తదితర డిమాండ్లతో 8రోజులుగా సమ్మె చేస్తున్నారని ప్రభుత్వం స్పందించి వారి సమస్యలను వారి డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో తురక సీనయ్య, బిడదల మహేష్, ఒంగోలు రమేష్, కె.ప్రభాకర్, బాబు, ఎన్ క్రాంతి కుమార్, ఎస్ ఆనందరావు, మహిళా నాయకులు చిన్నమ్మ, రాజ్యలక్ష్మి, పల్లెపాటి అనిత, కే రాజేశ్వరి, అనూరాధ, నారాయణమ్మ తో పాటు కార్మికులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : మున్సిపల్ కార్మికులు తమ న్యాయమైన కోరికలు పరిష్కరించాలని గత ఆరు రోజుల నుండి నిరవధిక సమ్మె సిఐటియు రాష్ట్ర పిలుపుమేరకు పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ఎదుట సమ్మె కొనసాగిస్తున్నారు. మంగళవారం ఒంటికాలిపై నిలబడి కార్మికుల సమ్మె చేశారు. వారికి మద్దతుగా సిఐటియు గౌరవాధ్యక్షులు, సిపిఎం పట్టణ కార్యదర్శి డేవిడ్ రాజు వారికి మద్దతుగా నిలిచి సమ్మెలో పాల్గొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కార్మికుల యూనియన్ నాయకులు ఎం.నాగేంద్ర, రిజ్వాన్, గురవయ్య తదితరులున్నారు.

సకాలంలో రేషన్ అందించాలి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్



ఆత్మకూరు డివిజన్ పరిధిలోని ప్రభుత్వం అందజేస్తున్న రేషన్ సరుకులు పంపిణీదారులు సకాలంలో సరఫరా అయ్యేలా అధికారులు బాధ్యత వహించాలని జెసి రోణంకి కుర్మానాథ్ అన్నారు. మంగళవారం ఆర్‌డిఒ కార్యాలయంలో ఆర్‌డిఒ కె.మధులత సివిల్ సప్లయి డిటిలతో మాట్లాడారు. ప్రతినెలా 1వ తేదీ నుంచి తప్పనిసరిగా రేషన్ ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు.

ఉపాధ్యాయుడికి జీవిత సాఫల్య పురస్కారం




ప్రజాశక్తి-మర్రిపాడు : మండలంలోని చుంచులూరు ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న మున్నెల్లి శివశంకర్‌కు ఆసియా ఇంటర్నేషనల్ కల్చర్ అండ్ రీసెర్చ్ యూనివర్సిటీ, హోసూరు వారితో జీవిత సాఫల్య పురస్కారం, గౌరవ డాక్టరేట్ ప్రదానం చేయబడ్డాయి. ఈ సందర్భంగా ఆయన్ను చుంచులూరు ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుధాకర్ మాట్లాడుతూ శివశంకర్ మాస్టార్ చరిత్రకు ఆధారాలైన తాళపత్రాలను సేకరించి నేటి తరానికి చారిత్రక విషయాలను తెలియచేస్తూ చరిత్రకారుడుగా, రచయితగా రాణిస్తూ అందరి మన్ననలు పొందుతూ ఎన్నో అవార్డులు, రివార్డులు పొందారనీ, మన సంస్కృతి ఔన్నత్యాన్ని పెంపొందించడానికి వారు చేసిన కృషికి గుర్తింపుగా జీవిత సాఫల్య పురస్కారం, డాక్టరేట్ అందుకోవడం ఎంతో గర్వకారణమన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకటరమణయ్య, మురళీకృష్ణ, మల్లికార్జున, అశోక్, పెంచలరావు, చైతన్య, సయీమ్, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎస్‌పికి శుభాకాంక్షలు

ప్రజాశక్తి-సీతారామపురం : ఎస్‌పి కె.తిరుమలేశ్వర్ రెడ్డిని మంగళవారం ఆయన నివాసంలో రాష్ట్ర బిసి కార్పొరేషన్ డైరెక్టర్ పిసి.అల్లూరురాజు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఆయనవెంట జిల్లా వైసిపి యూత్ జాయింట్ సెక్రటరీ పాలగిరి ముద్దు కృష్ణమరాజు, కప్పాప్రదీప్, శ్రీహరి తదితరులున్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష


మాట్లాడుతున్న ఎంపిపి కేత వేణుగోపాల్‌రెడ్డి

ప్రజాశక్తి-ఆత్మకూరుఅర్బన్ : ప్రజారోగ్య పరిరక్షణ కోసం ప్రజలకు సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలను అందించేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారని ఎంపిపి కేత వేణుగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష రెండో విడత కార్యక్రమం మంగళవారం ఆత్మకూరు మండలంలోని చెర్లోఎడవల్లి సచివాలయ పరిధిలో నిర్వహించారు. ఎంపిపి కేత వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య పరిరక్షణ ప్రభుత్వ ధ్యేయం అని అన్నారు. ఎంపిడిఒ ఐజాక్ ప్రవీణ్ మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష రెండో విడత కార్యక్రమాన్ని గురించి సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, మెడికల్ సిబ్బంది ముందుగా అందరికీ తెలియజేసి, ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రిజిస్ట్రేషన్ కౌంటరు ఏర్పాటు చేసి నమోదు చేసుకున్న పేషెంట్లకు ముందుగానే బిపి, సుగర్, రక్తపరీక్షలు నిర్వహించి స్పెషలిస్ట్ డాక్టర్ల వద్దకు పంపించి వారు పరీక్షించిన తర్వాత మందులు ఇప్పించినట్లు తెలిపారు. డాక్టర్ అనూష కుమారి, డాక్టర్ అరవింద్, డాక్టర్.షేక్ రేష్మ, ఆప్తాల్మిక్ అసిస్టెంట్ ఎం.కోటేశ్వరరావులు పేషెంట్లను పరీక్షించి వైద్య సేవలు అందించారు. కార్యక్రమంలో ఇఒపిఆర్‌డి, నాగులపాడు, చెర్ల ఎడవల్లి సర్పంచులు, వైద్య ఆరోగ్య సిబ్బంది ఉన్నారు.

విద్యాసామగ్రి అందజేత



ప్రజాశక్తి-మర్రిపాడు : స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు విద్యాసామగ్రిని యుటిఎఫ్ ఆధ్వర్యంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారిణి డాక్టర్ శాంతి అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ త్వరలో జరిగిబోయే 10వ తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణతలు అవ్వడానికి ఈ మెటీరియల్స్ విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడతాయని, సొంత నిధులతో విద్యార్థులకు ఈ మెటీరియల్స్‌ను అందజేయడం అభినందనీయమని యుటిఎఫ్ నాయకులన్నారు. ప్రతిఒక్క విద్యార్థి కష్టపడి చదివి 10వ తరగతి పరీక్షల్లో మంచిమార్కులు తెచ్చుకోవాలని ఆమె ఆకాంక్షించారు. ఈ సందర్భంగా వైద్యాధికారిణి శాంతిని యుటిఎఫ్ నాయకులు, ఉపాధ్యాయులు శాలువాలతో ఘనంగా సన్మానించి యుటిఎఫ్ జ్ఞాపికను అందజేశారు. కార్యక్రమంలో ఎంఇఒ-2 ధనలక్ష్మి, యుటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి కె.సుధాకర్, యుటిఎఫ్ నాయకులు నాయబ్, మోహన్ ప్రసాద్, సుబ్బారెడ్డి, ప్రధానోపాధ్యాయురాలు పద్మలత, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

4వ తేదీకి వేలం వాయిదా

ప్రజాశక్తి-నెల్లూరు రూరల్ : మండలంలోని పాతవెల్లంటి, కొత్త వెల్లంటి పంచాయతీలకు సంబంధించిన చెరువుల వేలం పాట 4వ తేదీ గురువారంకు వాయిదా వేసినట్లు పంచాయతీ సెక్రటరీ తెలియజేశారు. ఆయన మాట్లాడుతూ జనవరి 2వ తేదీన చెరువులకు వేలం నిర్వహిస్తే డిపాజిట్‌దారులెవరూ ముందుకు రాలేదన్నారు. కావున ఆ వేలం పాటను 4వ తేదీకి పొడిగిస్తు న్నట్లు తెలిపారు. డిపాజిట్‌దారు లందరూ వేలంపాటలో పాల్గొనాలని కోరుతున్నామన్నారు.

తహశీల్దార్ ఆఫీసులో సిఎం ఫొటో ఏదీ? ప్రశ్నిస్తున్న అధికార వైసీపీ నాయకులు

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు: రాష్ట్ర సాధారణ పరిపాలన శాఖ (జీఏడీ) జారీ చేసిన ఉత్తర్వుల మేరకు ప్రభుత్వ కార్యాలయాల్లో సంబంధిత రాష్ట్ర ముఖ్యమంత్రి చిత్రపటం ఏర్పాటు చేయాలి. అంతేకాకుండా రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసే ప్రకటనల్లో కూడా ముఖ్యమంత్రి ఫొటో తప్పనిసరి. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్‌లోని ప్రభుత్వ కార్యాలయాల్లో సిఎం జగన్మోహ న్ రెడ్డి ఫొటోలు దర్శనమిస్తున్నాయి. తహశీల్దార్ కార్యాలయంలో బూతద్ధం పెట్టి ఎంతగా వెతికినా రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఫొటో కనిపించక పోవడం గమ నార్హం. సిఎం జగన్మోహన్ రెడ్డి ఫొటోని ఎందుకు ఏర్పాటు చేయలేదనేది "వెయ్యి డాలర్ల ప్రశ్న గా" మిగిలింది. ఏదేమైనా వైసీపీ అధికారంలోకి వచ్చిన త ర్వాత తహశీల్దార్ ఆఫీసులో సిఎం జగన్మోహన్ రెడ్డి చిత్రపటాన్ని ఏర్పాటు చేయక పోవడంపై మండలంలో ఆసక్తికర చర్చ నడుస్తోంది.

కొండ్రెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు

ప్రజాశక్తి-నెల్లూరు అర్బన్:: నెల్లూరు విజయ డెయిరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డిని మంగళవారం నెల్లూరు ఎంపి ఆదాల ప్రభాకర్ రెడ్డి కార్యాలయంలో జిల్లా హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఏ. నాగరాజు మర్యాదపూర్వకంగా కలిశారు. 2024 నూతన సంవత్సర సందర్భంగా పిడి నాగరాజు విజయ డెయిరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డికి పుష్పగుచ్ఛం అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్లు మూల విజయభాస్కర్ రెడ్డి, ఒరిస్సా శ్రీనివాసులురెడ్డి, తాళ్లూరు అవినాష్, వైసిపి నాయకులు పాశం శ్రీనివాస్, యాకసిరి శరశ్చంద్ర, నెల్లూరు మదన్ మోహన్ రెడ్డి, షేక్ రియాజ్, మంగళ పూడి శ్రీకాంత్ రెడ్డి, కువ్వాకొల్లు బాబ్జి యాదవ్ తదితరులను హౌసింగ్ పీడీ నాగరాజుకు విజయ డెయిరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి పరిచయం చేయడం జరిగింది. కార్పొరేటర్లు, డివిజన్ నాయకులు హౌసింగ్ పీడీ నాగరాజుకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

మంత్రి కాకాణికి నూతన సంవత్సర శుభాకాంక్షలు

ప్రజాశక్తి-నెల్లూరు అర్బన్: 2024 నూతన సంవత్సరం సందర్భంగా నెల్లూరు విజయ డెయిరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి మంగళవారం నెల్లూరు డైకాస్ రోడ్ లోని మంత్రి కాకాణి క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. బొకే, శాలువాలతో మంత్రిని సత్కరించి, నెల్లూరు పార్లమెంట్ సభ్యులు, రూరల్ ఇన్‌ఛార్జీ ఆదాల ప్రభాకర్ రెడ్డి, నెల్లూరు రూరల్ నియోజకవర్గం ప్రజల తరఫున నూతన సంవత్సర శు భాకాంక్షలును విజయ డెయిరీ చైర్మన్ కొండ్రెడ్డి తెలిపారు. శుభాకాంక్షలు తెలిపేందుకు విచ్చేసిన నెల్లూరు విజయ డెయిరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డిని ఆప్యాయంగా పలకరిస్తూ నూతన సంవత్సర శుభాకాంక్షలను మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి తెలియజేశారు.

పోలేరమ్మ సేవలో ఎంఎల్ఎ

ప్రజాశక్తి-అల్లూరు: గంగమ్మ కలుగోలమ్మ పోలేరమ్మ ఉత్సవాలు పురస్కరించుకొని మంగళ వారం ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ముగ్గురమ్మలలో దర్శించుకుని అమ్మ వార్ల ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఊరు పెద్దలు ఆహ్వానం మేరకు ఎక్కడికి విచ్చేసినట్లు తెలియజేశారు. ఉత్సవాలుకు ఎలాంటి ఆటంకాలు లేకుండా జరగాలని ఆకాంక్షించారు. ప్రతి ఏడాది అత్యంత వైభవంగా గ్రామస్తులు అందరి కలిసి ముగ్గురు అమ్మవార్లకు ఉత్సవాలు చేపట్టడం ఆనవాయితీగా వస్తున్న ఆచారవ న్నారు.

కరోనా కొత్త వేరియంట్ జేఎన్1పై

భయాందోళన వద్దు.



మాట్లాడుతున్న డాక్టర్ సునీల్‌కుమార్

ప్రజాశక్తి-నెల్లూరు అర్బన్

కరోనా కొత్త వేరియంట్ జేఎన్ వన్‌పై ప్రజలు భయాందోళన చెందాల్సిన అవసరం లేదని, జాగ్రత్త పాటించాల్సిన అవసరం ఎంతైనా ఉందని, పల్మనాలజిస్ట్ డాక్టర్ నూకల సునీల్ కుమార్ అన్నారు. మంగళవారం స్థానిక జెట్టి శేషారెడ్డి ఆడిటోరియంలో కరోనా కొత్త వేరియంట్ పై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సదస్సులో డాక్టర్ నూకల సునీల్ కుమార్ పాల్గొని ప్రజలకు కరోనా పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో కరోనా పరీక్షలు ఇంకా మొదలు కాలేదని పరీక్షలు చేపట్టిన తర్వాత కానీ జిల్లాలో ఎన్ని కేసులు ఉన్నాయన్న లెక్క చెప్పలేమన్నారు. అప్పటిదాకా సోషల్ మీడియాలో వస్తున్న వదంతులు నమ్మొద్దన్నారు. గత అనుభవాల దష్ట్యా ప్రజలు తగు జాగ్రత్తలు వహించి ఎవరికి వారు జాగ్రత్తగా ఉండాలన్నారు . ప్రస్తుతం వ్యాధి తీవ్రత ఎక్కువగా ఉందని, దాని ప్రభావం తక్కువగా ఉందని, అందువల్ల ప్రజలు నిర్లక్ష్యంగా ఉండకుండా జాగ్రత్త వహించాలని సూచించారు. జలుబు దగ్గు జ్వరం ఉన్నవారు జాగ్రత్త వహించి ఇంటికి పరిమితం అవ్వాలని కోరారు. ప్రతి ఒక్కరూ మాస్కులు తప్పనిసరిగా వాడాలని ఇమ్యూనిటీ పవర్ పెంచే ఆహారం తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వివిధ హాస్పిటల్ డాక్టర్లు, ప్రజలు పాల్గొన్నారు.

టిడిపి జెండా రెపరెపలాడాలి..

ప్రజాశక్తి-నెల్లూరు సిటీ

రానున్న ఎన్నికల్లో ప్రతి కార్యకర్త శక్తి వంచన లేకుండా కషిచేసి టిడిపి జెండాను రెపరెపలాడించాలని మాజీ మంత్రి పొంగూరు నారాయణ పేర్కొన్నారు. నెల్లూరులోని నారాయణ క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఆయా డివిజన్ల నాయకులతో బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ, క్షేత్రస్థాయిలో ఓటర్ల వెరిఫికేషన్, రానున్న ఎన్నికల్లో చేపట్టాల్సిన విధివిధానాలపై క్షుణ్ణంగా చర్చించి, దిశానిర్దేశం చేశారు.


మాట్లాడుతున్న మాజీమంత్రి నారాయణ

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్ర ప్రజల భవిష్యత్తుకు నారా చంద్రబాబు గ్యారెంటీ అని చెప్పారు. ప్రజలందరి ఆధరణతో ఖచ్చితంగా రానున్న ఎన్నికల్లో తెలుగుదేశంపార్టీ తిరుగులేని విజయం సాధించి నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కాబోతున్నా రన్నారు. ఇందుకు ప్రతికార్యకర్త తమవంతుగా శక్తివంచన లేకుండా పని చేసి టీడీపీ విజయానికి కషి చేయా లన్నారు. టీడీపీ ప్రభుత్వం అధికారం లోకి వస్తేనే ప్రగతి సాధ్యమవుతు ందన్నారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, నియోజకవర్గ పరిశీలకులు షేక్ కరిముల్లా, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ తాళ్లపాక అనురాధ, మాజీ జెడ్‌పిటిసి విజేత రెడ్డి, నగర అధ్యక్షుడు మామిడాల మధు పాల్గొన్నారు.

చెత్త తరలింపు వాహనాలను అడ్డుకోవద్దు..!

ప్రజాశక్తి- నెల్లూరు సిటీ

రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతోన్న మున్సిపల్ కార్మికుల సమ్మె కారణంగా నగర పాలక సంస్థ పరిధిలోని ప్రజలకు అసౌకర్యం కలగకుండా ప్రయివేటు వాహనాలతో పారిశుధ్య నిర్వహణ పనులు చేపడుతున్నామని, చెత్త తరలింపు వాహనాలను కార్మికులు దయచేసి అడ్డుకోవద్దని కమిషనర్ వికాస్ మర్మత్ అభ్యర్థించారు. స్థానిక పొగతోట, బందావనం, ట్రంక్ రోడ్డు ప్రాంతాల్లో జరుగుతోన్న పారిశుధ్య నిర్వహణ పనులను పోలీసు విభాగం, నగర పాలక సంస్థ ఆరోగ్య శాఖ అధికారులతో కలిసి ఆయన మంగళవారం పర్యవేక్షించారు.


మాట్లాడుతున్న కమిషనర్

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ కార్మికులు శాంతియుతంగా సమ్మెను నిర్వహించుకోవాలని, చెత్త తరలింపు ప్రయివేటు వాహనాలను అడ్డుకోవడం, రాక పోకలకు ఆటంకం కలిగించడం సరైన విధానం కాదన్నారు. వీధుల్లో వ్యర్థాలు పేరుకోవడంతో అంటువ్యాధులు ప్రబలే అవకాశాలు ఉన్నందున, నగర ప్రజల భద్రతను దష్టిలో ఉంచుకుని అవసరమైతే కఠిన చర్యలు కూడా తీసుకుంటామన్నారు. పారిశుధ్య నిర్వహణకు ప్రజలంతా సహకరించాలన్నారు.

మున్సిపల్ కార్మికుల సమ్మె నేపథ్యంలో నెల్లూరు నగర పాలక సంస్థ పరిధిలో పారిశుధ్య నిర్వహణకు ప్రజలంతా సహకరించి, గహ వ్యర్థాలను వీధుల్లో, రోడ్లపై, బహిరంగ ప్రదేశాల్లో వేయరాదని, చెత్త సేకరణ వాహనాలకు మాత్రమే అందించాలన్నారు.

ఎంఎల్ఎ విక్రమ్‌రెడ్డికి శుభాకాంక్షలు

ప్రజాశక్తి-సీతారామపురం : ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్ రెడ్డిని నెల్లూరులోని డైకాస్ రోడ్డులో ఉన్న మేకపాటి నివాసంలో మాజీ జెడ్‌పిటిసి దుగ్గిరెడ్డి గురువారెడ్డి, రాష్ట్ర బిసి కార్పొరేషన్ డైరెక్టర్ పి.సి.అల్లూరు రాజు, గండిపాలెం మాజీ ఎంపిటిసి పాముల రమణయ్యలు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సన్మానించి నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలిపారు. అనంతరం పలు రాజకీయ అంశాలపై చర్చించుకున్నారు. రాబోయే సార్వత్రిక ఎన్నికలలో ఉదయగిరి, ఆత్మకూరు నియోజకవర్గాలలో మేకపాటి కుటుంబాన్ని ఆదరించాలని రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మరోసారి ఏర్పాటు చేసుకుందామని ఎంఎల్ఎ మేకపాటి నాయకులకు దిశా నిర్ధేశం చేశారు. కార్యక్రమంలో వైసిపి జిల్లా యూత్ జాయింట్ సెక్రటరీ ముద్దుకృష్ణ మరాజు, తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఐ అనూషకు శుభాకాంక్షలు

ప్రజాశక్తి-సీతారామపురం :: ఎస్ఐ పి. అనూషను మంగళవారం ఆమె నివాసంలో ఎంపిపి చింతంరెడ్డి పద్మావతి మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సంద ర్భంగా ఎంపిపి మాట్లాడుతూ మండ లంలో శాంతి భద్రతలు విషయంలో న్యాయంగా బాధ్యతలు నిర్వహించి బాధితులకు న్యాయం చేయాలని ఎంపిపి కోరారు. అందుకు ఎస్ఐ సానుకూలంగా స్పందించి అందరికీ న్యాయం జరిగేటట్లు చూస్తానని హామీనిచ్చారన్నారు. కార్యక్రమం లో వైసిపి మండల కన్వీనర్ సిహెచ్. సుబ్బారెడ్డి, మండల జెసిఎస్ కన్వీనర్ బాలినేని మాబయ్య, అయ్యవారిపల్లి సర్పంచ్ దుగ్గయ్య, తదితరులు పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ అభివృద్ధి ప్రణాళిక

ప్రజాశక్తి-కలిగిరి: మండలంలోని నాగసముద్రం గ్రామపంచాయతీలో సర్పంచి డి.శ్రీనివాసులు అధ్యక్షతన గ్రామసభ జరిగింది. ఈ సభలో ఇఒపిఆర్‌డి, పంచాయతీ కార్యదర్శి వెలుగోటి మధు మాట్లాడారు. గ్రామస్థాయిలో ప్రజల జీవన ప్రమాణాలు పెంపునకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సుస్థిరాభివృద్ధి లక్ష్యాలు నిర్ధేశించినట్లు ఆయన తెలిపారు. వీటి సాధనకు గ్రామసభల ద్వారా చర్చించి కార్యాచరణ ప్రణాళిక తయారు చేస్తామన్నారు. గ్రామసభలో గ్రామప్రజలు, సచివాలయం సిబ్బంది, వలంటీర్స్ పాల్గొన్నారు.



అల్లూరు పోలేరమ్మ గ్రామోత్సవం

ప్రజాశక్తి-అల్లూరు: గంగమ్మ కలుగోళమ్మ పోలేరమ్మ ముగ్గురు అమ్మవారు భాగంగా మంగళవారం అల్లూరు మాజీ శాసనసభ్యులు కాటంరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి శివప్రియ ఆధ్వర్యంలో అమ్మవారికి సర్ది తీసుకుని వెళ్లి భక్తులకు పంచిపెట్టారు. ఉత్సవాలలో భాగంగా మేళతాళాలతో తప్పేటలతో పండగ వాతావరణం నెలకొంది. ముగ్గురు అమ్మవార్లకు ఉత్సవాలు నిర్వహించే నేపథ్యంలో మాజీ ఎంఎల్ఎ సమక్షంలో వేగు విధానం నుండి సంప్రదాయ ప్రకారం పెద్దకాపు, పెద్ద గోళ్ల, పెద్ద మాదిగ, తదితరులతో కలిసి ముందుగా మాతమ్మకు ప్రత్యేక పూజలు, కమ్మరి సంప్రదాయ ప్రకారం అఖండ ప్రతిష్ట బైనాడి ఆచారాలు కొమ్ము దరితర ఆచారాలతో ఉత్సవానికి శ్రీకారం పెట్టడంతో సంబరాలకు భారీ సంఖ్యలో ప్రజలు చేరుకున్నారు. భక్తిశ్రద్ధలతో ఆలయం వద్ద మహిళలు పొంగల్ ను ఏర్పాటు చేసి భక్తి పరవశం భక్తి పారస్యాన్ని చాటుకున్నారు. ఊరు పోలేరమ్మ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఆలయాన్ని పూలతో అందంగా ముస్తాబు చేయగా అనేకమంది అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తులందరూ కలిసి పోతురాజుకు ప్రత్యేక పూజలు చేపట్టారు.

ఆరోగ్య సురక్ష వైద్య సేవలు ఆకస్మిక తనిఖీ

ప్రజాశక్తి-బిట్రగుంట : బోగోలు మేజర్ పంచాయతీ సచివాలయం-3 పరిధిలోని హోలీ ఫ్యామిలీ ఇంగ్లీష్ మీడియం పాఠశాల ఆవరణంలో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష 2.0 కార్యక్రమం నిర్వహించారు. ఎంపిడిఒ వెంకట సుబ్బారావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర ఆరోగ్య డైరెక్టర్ డాక్టర్ పద్మావతి ఆకస్మిక తనిఖీ చేశారు. శిబిరంలో ఏర్పాటు చేసిన కౌంటర్లను ఆమె పరిశీలించారు. శిబిరానికి వచ్చిన వైద్య నిపుణులతో ఆమె మాట్లాడి ఎంతమంది శిబిరానికి హాజరయ్యారన్న విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. రోగులకు చేస్తున్న వైద్యసేవలను ఆమె పరిశీలించారు. శిబిరానికి వచ్చిన రోగులకు మందులు అందజేయడంపై సంతృప్తి తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో వేయ ఖర్చులతో ప్రజల ఆరోగ్యం కోసం ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తుందన్నారు. ప్రతిఒక్కరూ మెరుగైన వైద్య చికిత్సలు చేసుకునేందుకు ఆరోగ్య సురక్ష కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందని దాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో డిఎంహెచ్‌ఒ బ్రిజిత, కోవూరుపల్లి వైద్యులు జిహారిక, నిత్య ప్రశాంతి, సిడిపిఒ అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు, సచివాలయ సిబ్బంది, వలంటరీలు, గ్రామస్తులు, తదితరులున్నారు.

కలిగిరిలో కల్తీ పసుపు తయారీ

ప్రజాశక్తి-కలిగిరి: ఎటువంటి అనుమతులు లేకుండా నాసిరకంగా పసుపును తయారు చేస్తూ వాటిని మార్కెట్లకు సప్లయి చేస్తున్నారు. మరీ ముఖ్యంగా మ్యానుఫ్యాక్చరింగ్ డేట్లను కూడా మార్చివేసి తమ వ్యాపారాన్ని మూడు పూలు ఆరుకాయలుగా మార్చుకున్నారు. సాధారణంగా పసుపు తయారీ మిషనరీ పెట్టాలంటే ఫుడ్ సేఫ్టీ పర్మిషన్, క్వాలిటీ కంట్రోల్, పంచాయతీ పర్మిషన్‌లు ఉండాలి. కానీ వీరికి వీటితో పని లేకుండా వీళ్లకి నచ్చిన స్థాయిలో నకిలీ పసుపు తయారు చేసి మార్కెట్లో విచ్చలవిడిగా అమ్ముతూ సొమ్ము చేసుకుంటున్నారు. ఇటువంటి వారిపై చర్యలు తీసుకోవాలంటూ స్థానికులు కోరుతున్నారు.